ఆదివాసులు అన్ని రంగాల్లో రాణించాలి

మడావి బావురావ్‌ను సన్మానిస్తున్న సమాజ్ సభ్యులు

ఎదులాపురం, జూలై 12 : ఆదివాసులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిని మరింత ప్రోత్సాహించాల్సిన అవసరముందని ప్రధాన సమాజ్ అధ్యక్షుడు సిడాం రాంకిషన్ అన్నారు. హైదరాబాద్ సీటి ఆర్మ్ రిజర్వుడ్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీగా బాధ్యతలు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఆదివాసీ పర్ధాన్ సమాజ్‌కు చెందిన మడావి బావురావ్‌ను సన్మానించారు. శుక్రవారం స్థానికంగా ఆయనను సమాజ్ ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పర్ధాన్ సంఘం అధ్యక్షుడు సిడాం రాంకిషన్ మాట్లాడుతూ పోలీసు శాఖలో బేల మండలానికి చెందిన బావురావ్ అనేక సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో సమాజ్ నాయకులు యాదవ్‌రావ్, అనంద్‌రాశ్, తానాజీ, మాధవ్, శంకర్, మెస్రం కిషన్, ప్రకాశ్, గంగాదేవి, జనార్దన్, సిడాం రవి పాల్గొన్నారు.

పరామర్శ

గుడిహత్నూర్, జూలై 12 : మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ సంగ ఆశన్న యాదవ్ తల్లి శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు జి తిరుమల్‌గౌడ్, మాధవ్, పాటిల్ రాందాస్, కేదారేశ్వర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, నారాయణరెడ్డి, పాండురంగ్, రమేశ్ ఉన్నారు.

జైనథ్, జూలై 12 : మండలంలోని మేడిగూడ(ఆర్) గ్రామానికి చెందిన మేడిగూడ సహకార సంఘం చైర్మన్ ఇప్ప పోతన్న ప్రమాదవశాత్తు కాలు విరిగి అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి శుక్రవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట వీడీసీ చైర్మన్ క్యాతం రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్, పోతా రెడ్డి, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

CHANGE OF NAME

My Name : PRADEEP CHAITHANYA S/o. SATHYA NARAYANA, Mother Name: NAGAMANI (Old Name) R/o. H.No. 1-4-130/2, Street, Adarsha Nagar, Mandal: Nirmal Urban, Dist. Nirmal. and Change my Name BODIGAM PRADEEP CHAITHANYA S/O. BODIGAM SATHYANARAYANA, Mother Name: BODIGAM NAGAMANI (New Name)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677



లక్ష్మణచాంద: విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న డీఈవో రవీందర్ రెడ్డి



ఇచ్చోడ : కామగిరిలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో కుంటాల: లింబా (కే)లో మొక్కలు నాటుతున్న డీపీవో శ్రీనివాస్

బాసరలో..

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

● నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

సారంగాపూర్ : మైనార్టీ గురుకులంలో మొక్కలు నాటుతున్న నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

సారంగాపూర్, జూలై 12 : మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత అందిరిపై ఉందని నిర్మల్ అదపను కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని చించోలి(బీ) హైవే సమీపంలోని మైనార్టీ గురుకుల విద్యాలయంలో మొక్కలు నాటారు. జామ్ బాలికల గురుకులంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి మోహన్‌సింగ్, మండల ప్రత్యేకాధికారి సురేశ్, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు, ఏపీవో లక్ష్మారెడ్డి, ఏపీఎం మాధురి పాల్గొన్నారు.

ఒక్కో విద్యార్థి ఒక్కో మొక్కను దత్తత తీసుకోవాలి

లక్ష్మణచాంద, జూలై 12: ఒక్కో విద్యార్థి ఒక్కో మొక్కను దత్తత తీసుకొని సంరక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. అలాగే లక్ష్మణచాంద పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు అనిల్‌కుమార్ ఇటీవల గురుకుల లెక్చరర్‌గా ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఆయనను డీఈవో సన్మానించారు. అనంతరం పీచర ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఆయన విద్యార్థుల పఠన కౌశలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

భైంసాటౌన్, జూలై 12 : లింగా గ్రామంలో జీపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీవో శివలింగం, కార్యదర్శి శ్రీలత, మాజీ సర్పంచ్ గణేశ్ పాల్గొన్నారు.



ఖానాపూర్ : మొక్కలు నాటుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

కుంటాల, జూలై, 12: లింబా (కే)లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రహీం, ఏపీవో నవీన్, కార్యదర్శి ఉన్నారు.

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి

ముథోల్, జూలై 12: వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. మండలంలోని తరోడా, ఎడ్‌బిడ్, ఎడ్‌బిడ్ తండా చింతకుంటతో పాటు ముథోల్‌లోని కేజీబీవీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మైసాజీ, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఫరాత్ బేగం, పంచాయతీ ఈవో అనూష, ఏపీవో శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

బాసర, జూలై 12 : కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జిల్లాలో 5లక్షల మొక్కలు నాటడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం మండలంలోని మెగాప్లాంటేషన్‌లో 12వేల మొక్కలు నటడానికి ప్రతిభబూనినట్లు ఎంపీడీవో అశోక్ తెలిపారు. అందులో భాగంగా అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ, అవెన్యూ, ఇనిస్టిట్యూట్ మొక్కలు నాటించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో చారి, టీఏ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఖానాపూర్, జూలై 12: చెట్లను నరక కుండా పెంచడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కోరారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణ శివారులోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అంతకుముందు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం, వైస్ చైర్మన్ కవాలి సంతోష్, ఎంపీడీవో సునీత, తహసీల్దార్ శివరాజ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్, జూలై 12 : మండల కేంద్రంలోని కేబీలోని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాలలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ మొక్కలు నాటారు. అనంతరం ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, జూలై 12: ముత్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మట్టి రోడ్లతో పాటు ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఆయన వెంట ఎఫ్ఏ విఠల్, తదితరులు ఉన్నారు.

నార్నూర్, జూలై 12 : నార్నూర్, గంగాపూర్, బలాన్‌పూర్ గ్రామాల్లో అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా ప్రధాన రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్‌శాఖ విచారణ అధికారి వీణా, ఈజీఎస్ ఏపీవో జాదవ్ సురేశ్, టెక్నికల్ అసిస్టెంట్ జాదవ్ కైలాస్, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

వన సంరక్షణకు పాటుపడాలి

నిర్మల్ అర్బన్, జూలై 12 : వన సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారి సుజాత అన్నారు. నిర్మల్‌లోని అర్బన్ కేజీబీవీలో విద్యాశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతా రాణి, స్వప్న, భగీరథ పాల్గొన్నారు.

మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి

భైంసాటౌన్, జూలై 12 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. వానల్‌పాడ్ గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి చాట్ల గాయత్రి ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

దస్తురాబాద్, జూలై 12 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని ఎంపీడీవో రమేశ్ కోరారు. మున్యాల గ్రామంతో పాటు పలు గ్రామాల్లో సంబంధిత అధికారులు, సిబ్బంది, కూలీలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అలాగే ఆకొండపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం కోట వేణు, మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం కొమురయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఈజీఎస్ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

ఇచ్చోడ, జూలై 12 : మానవ మనగడకు చెట్లు ఆధారమని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. కామగిరిలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. అలాగే మేడిగూడ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనుషా, ఉదయ్‌కుమార్ రెడ్డి, విజయ్ శేఖర్, కమల, శ్రీదేవి, సుమన్, రమేశ్, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

ఉట్నూర్ రూరల్, జూలై 12 : ఉట్నూర్ బస్సు డిపోలో బస్సుల సంఖ్య పెంచాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ శుక్రవారం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల నుంచి ఆదిలాబాద్‌కు సాయింత్రం 6 గంటలకు చివరి బస్సు ఉండడంతో దూరప్రాంతాల నుంచి ఆలస్యంగా వచ్చిన ప్రజలు లక్ష్మిటిపేట వద్ద ఆగిపోవాల్సి వస్తుందని అన్నారు. 8 గంటలకు చివరి బస్సు నడపాలని కోరారు. అదేవిధంగా గతంలో ఉట్నూర్ నుంచి నిర్మల్‌కు కడెం, ఖానాపూర్ మీదుగా బస్సు నడిపేవారని దానిని మళ్లి ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముజీబ్, సిడాం సోనేరావ్, సాజీద్ సిద్ధికి, లచ్చు, తదితరులు ఉన్నారు.

వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్

బాసరలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయండి

భైంసా, జూలై 12 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసరలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యా నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రామారావు పటేల్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయం బాసరలో ఏర్పాటైతే తెలంగాణ రాష్ట్రానికి విద్యాపరంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శ్రేష్ఠ పరీక్షలో విద్యార్థి ప్రతిభ

ముథోల్, జూలై 12 : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శ్రేష్ఠ విడుదల చేసిన ఫలితాల్లో ముథోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి సుశాంత్ మునేవార్ దేశంలోని అత్యుత్తమ పాఠశాలలో సీటు సాధించారు.. ఈ పరీక్షలో 1300 ర్యాంకు సాధించిన సుశాంత్ మునేవార్ ముథోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు అసలైన బ్రాండ్ అంబాసిడర్ అని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కొనియాడారు. సుశాంత్‌కు విజయనగరంలోని గాయత్రి మోడల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పూర్తి కేంద్ర ప్రభుత్వ ఖర్చులతో విద్యాభ్యాసం జరగనుంది. విద్యార్థిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీపీ వెంకటేశ్, శ్రీధర్, భాస్కర్, రాములు, ప్రేమ్‌కుమార్, సీతారాం, రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నిర్మల్ అర్బన్, జూలై 12 : నిర్మల్‌లో తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగినట్లు బాధితురాలు శ్రావణి తెలిపారు. వివరాలకు వెళ్లితే.. పట్టణంలోని సోమవార్‌పేట్ కాలనీకి చెందిన శ్రావణి గురువారం ఇంటికి తాళం వేసి బంగల్‌పేట్ కాలనీలోని తమ బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లింది. శుక్రవారం ఉదయం ఇంటికి చేరుకుంది. ఇంటికి వేసిన తాళం పగిలి ఉండడాన్ని గమనించి వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న క్లూస్ టీం పోలీసులు బీరువా, ఇతర ప్రదేశాల్లో వేలిముద్రలను సేకరించారు. రూ.10 వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లారని ఆమె తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గంగారెడ్డి(ఫైల్)

తానూర్, జూలై 12 : మండలంలోని ఎల్వీ గ్రామానికి చెందిన యాతాలం గంగారెడ్డి (38) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం ఎల్వీ నుంచి భైంసా దవాఖానకు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరుగు ప్రయాణంలో హంగిర్గా గ్రామం దగ్గర మూలమలుపు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను ఓ పత్రికలో విలేఖరిగా పని చేస్తున్నాడు. భార్య వైశాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారురు. ఇతనికి 3 ఏళ్ల కూతురు సువిధ ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

నిర్మల్ అర్బన్, జూలై 12 : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ డంప్ యార్డువద్ద గత తోటలో చవాం సుదర్శన్‌కు చెందిన ఆవు కరెంట్ షాక్‌తో మృతి చెందింది. తోటలోని ఖాళీ స్థలంలో శుక్రవారం గడ్డి మేస్తూ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.80 వేలు ఉంటుందని అదికారులు న్యాయం చేయాలని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

20న సిడాం శంభు వర్ధంతి

కరపత్రాలు విడుదల చేస్తున్న మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

ఉట్నూర్, జూలై 12 : మత్తడిగూడలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ ఉద్యమకారుడు సిడాం శంభు వర్ధంతిని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో సిడాం శంభు వర్ధంతికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. గిరిజనులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కోసుబాయి, ఆత్రం తిరుపతి, మోతీరాం, ఆత్రం లక్ష్మణ్, జుగాదిరావ్, సాజీద్ పాల్గొన్నారు.

కమలమ్మ సేవలు మరువలేనివి

కమలమ్మను సన్మానిస్తున్న డీపీఆర్వో విష్ణు వర్ధన్

నిర్మల్ అర్బన్, జూలై 12 : సమాచార శాఖ కార్యాలయంలో సహాయ కురాలుగా కమలమ్మ చేసిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి విష్ణువర్ధన్ అన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆమెను పూలమాల, శాలువా, మెమెంటోతో సన్మానించారు. 20 సంవత్సరాలుగా కమలమ్మ విధినిర్వహణలో సమాచార శాఖ ఉన్నతాధికారుల మన్ననలు పొందిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సందీప్, నరేశ్, పుష్ప, జయలలిత, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది శోభారాణి, ప్రసన్న,కిరణ్, గంగారాం పాల్గొన్నారు.

బ్యాంక్ క్యాషియర్‌కు సన్మానం

క్యాషియర్‌ను సన్మానిస్తున్న నాయకులు

బోథ్, జూలై 12 : సోనాలలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ఆరు సంవత్సరాల నుంచి సేవలు అందించి బదిలీపై వెళ్తున్న క్యాషియర్ శివను శుక్రవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న, హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందేల్ ప్రతాప్ సింగ్, నేతకానీ మహర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కాంబ్లే భీంరావ్, మాజీ ఎంపీటీసీ జాదవ్ సునీత రోహిదాస్, మెస్రం దత్తు, బ్యాంక్ మేనేజర్ నరేందర్ పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

విధులు బహిష్కరించి కోర్టు నుంచి బయటకు వెళ్తున్న న్యాయవాదులు

ఖానాపూర్, జూలై 12: సిద్దిపేట జిల్లా కోర్టు న్యాయవాది రవి కుమార్‌పై జరిగిన పోలీసుల దాడికి నిరసనగా శుక్రవారం ఖానాపూర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఇలాంటి దాడులు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రరాజం సురేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఐఐటీలో సీటు సాధించిన వాసవి విద్యార్థులు

విద్యార్థులను సన్మానిస్తున్న వాసవి యాజమాన్యం

నిర్మల్ అర్బన్, జూలై 12 : నిర్మల్‌లోని వాసవి ఒలింపియాడ్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఐఐటీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో ప్రవేశ పరీక్షలో ప్రతిభకనబర్చి సీట్లు సాధించారు. శుక్రవారం వాసవి యాజమాన్యం ఆధ్వర్యంలో ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థులు తేజశ్విని, నచికేత్ రెడ్డి, సాయి మనోజ్ఞ, అరవింద్ నాథ్, శ్రీ హర్షిత్, రసజ్ఞ, సిద్ధు, సుహాని రెడ్డిలను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పోతా రెడ్డి, సెక్రటరీ జగదీశ్వర్ రెడ్డి, ప్యాట్రన్ లింగారెడ్డి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ శెట్టి, పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

మేనేజర్ స్వామిని సన్మానిస్తున్న సిబ్బంది

దస్తురాబాద్, జూలై 12 : దస్తురాబాద్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కొండ స్వామి మంచిర్యాలకు బదిలీ అయ్యాడు. కాగా శుక్రవారం తోటి సిబ్బంది జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. అలాగే గ్రామస్తులు సైతం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మధుకర్, క్యాషియర్ సుధీర్, సిబ్బంది లింగన్న, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ చైన్‌గేట్ : డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో ధన్‌రాజ్

నిర్మల్ చైన్‌గేట్, జూలై 12 : వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ అన్నారు. డ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా నిర్మల్‌లోని గాజులపేట, పలు ప్రాంతాలను శుక్రవారం ఆయన సందర్శించారు. కాలనీలో ఇండ్లలోని నీటి కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్, కార్యక్రమ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి, డీపీఎంవో రాజేశ్వర్, ఎస్‌యూవో వేణురావు, రాంనగర్ దవాఖాన వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

నార్నూర్, జూలై 12 : పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గాదిగూడ మండలం అర్జుని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల ఆవరణలోని పరిసరాలు, వంటగదిని పరిశీలించారు. శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారి విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో రమేశ్, ప్రధానోపాధ్యాయురాలు సులోచన, ఆరోగ్య పర్యవేక్షకుడు సంజయ్, ఏఎన్ఎం లావణ్య, ల్యాబ్ టెక్నీషియన్ మోహన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

ఖానాపూర్, జూలై 12: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం సూచించారు. పట్టణంలోని తన నివాసంలో చెత్త కుండీల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనారోగ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ శుక్రవారం డ్రైడేను పాటించాలని సూచించారు.

ఇంద్రవెల్లి, జూలై 12: గ్రామాల్లోని ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో ప్రతి రోజూ పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం మండలంలోని ధనోరా(బీ) గ్రామంల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. వడకంలో లేని నీటిని తొలగించారు. హెచ్ఏ వినోద్, వైద్య సిబ్బంది తిరుపతమ్మ, ఆశకార్యకర్త ఇందుమతి పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, జూలై 12: పట్టణంలోని 33వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పర్యటించారు. మురుగు నీటి కుంటలను, కాలువలను పరిశీలించారు. నాళాల వెంబడి పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించజేశారు. దోమలు వృద్ధి చెందకుండా మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవీదాస్, జవాన్ శేఖర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి చేయాలి

లక్ష్మణచాంద, జూలై 12: విద్యుత్ శాఖలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడంలో కృషి చేయాలని డీఈ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో విద్యుత్ శాఖ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ఎక్కువసార్లు నిలిపివేయరాదని సూచించారు. వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్లు అమర్చుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకొని వారిని దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. విద్యుత్ సిబ్బందికి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ఏడీఈ రంగస్వామి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫై